@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | మంగళవారం, 07 నవంబర్ 2023 | పేజీలు: 04



## కాంగ్రెస్సే తెలంగాణ
# భవిష్యత్

- రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం రాబోతోంది
- యువతకు భవిష్యత్ కోసమే మా పోరాటం
- కొడంగల్‌కు కృష్ణా జలాలు తీసుకొస్తా
- కొడంగల్‌లో నామినేషన్ దాఖలు చేసిన రేవంత్
- అవినీతి కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపు

2

## తెగించి కొట్లాడితేనే తెలంగాణ
# సాకారమైంది



## ఉద్యమాన్ని మలినం పట్టించే ప్రయత్నం చేశారు

- నడిగడ్డను ఆగం పట్టించిదెవరో అందరికీ తెలుసు
- ఆనాటి చరిత్ర.. నేటి చరిత్ర మీ కళ్లముందే..
- ఎవరి వల్ల తెలంగాణకు న్యాయం జరిగిందో చూడాలి
- గద్వాల సభలో సీఎం కేసీఆర్ పిలుపు

నేటి ఫోకస్ న్యూస్, జోగులాంబగద్వాల్-నవంబర్6:

కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో.. అనే నినాదంతో తాను ఆమరణ దీక్ష పడితే మీరంతా ఎక్కడివారు అక్కడ పులిబిడ్డల్లాగా కొట్లాడితేనే తెలంగాణ ఇచ్చింద్రని సిఎం కెసిఆర్ అన్నారు. పోరాడితేనే ఆనాటి కేంద్రం అప్పుడు దిగొచ్చి ప్రకటన చేశారన్నారు. మిగతా 2లో..

## ఎర్రబెల్లి ఏడోసారి
# గెలిచేనా?



### పాలకుర్తిలో యతిరాజారావు రికార్డు బ్రేక్ చేసేనా?

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-హైదరాబాద్:

ఎర్రబెల్లి దయాకర్ రావు.. ఈ పేరు అందరికీ సుపరిచితమే. దయాకర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గంలో పసి పిల్లాడి నుంచి ముసలి వాళ్ల వరకు ఆయనకు ఫాలోయింగ్ ఉంటుంది. చిన్నా, పెద్దా, కులం, మతం అనే భావన లేకుండా అందర్నీ కలుపుకు పోతుంటారు. ఎమ్మెల్యే అనే ఫీలింగ్ లేకుండా.. కూలీలతో కలిసి మమేక మై పోతుంటారు. వరినాట్లు వేస్తుంటారు. కూలీల చద్దిమూట తిని ఐ యామ్ మాస్ లీడర్ అని నిరూపించుకుంటుంటారు ఎర్రబెల్లి దయాకర్ రావు. అంతేకాదు.. తన మద్దతుదారుల్లో ఎవరూ చనిపోయినా.. వారి పాడె మోసి అభిమానాన్ని చాటుకుంటారు. అలా అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు ఎర్రబెల్లి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రముఖ రాజకీయ నాయకుల్లో ఎర్రబెల్లి ఒకరు. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితులు కూడా. ప్రస్తుతం పాలకుర్తి నుంచి ఎమ్మెల్యేగా ఉన్న దయాకర్ రావు ఇప్పటి వరకు ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. దయాకర్ రావు టీడీపీ తరపున ఐదుసార్లు, ఒకసారి టీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇప్పుడు ఏడోసారి పోటీలో ఉన్నారు. గతంలో ఒకసారి ఎంపీగా కూడా గెలుపొందారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఏడోసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్ట బోతున్నా మిగతా 2లో..

## ఎన్నికల్లో కాంగ్రెస్‌తోనే
# మా పోటీ..

- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- కాంగ్రెస్ మోసపూరిత మాటలతో గాలం
- అప్రమత్తంగా ఉండి ఓటయాలి: కేటీఆర్



నేటి ఫోకస్ న్యూస్, వేములవాడ-నవంబర్6:

ఈ ఎన్నికలు మీ తలరాతను మార్చేవి అని యువకులను ఉద్దేశించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. తమ పోరాటం కాంగ్రెస్‌తోనేనని, తమకు పోటీ కూడా అదే పార్టీ అన్నారు. ఆరు దశాబ్దాల కాలంలో వందల మంది ప్రాణాలను తీసిన కాంగ్రెస్.. ఇవాళొచ్చి తియ్యటి మాటలు మాట్లాడితే మనం ఆగమైదామా..? ఆలోచించి ఓటేయండి అని కేటీఆర్ సూచించారు. తెలంగాణను చావగొట్టి, తాగు, సాగునీరు, కరెంట్ ఇవ్వకుండా రైతులను వేధించిన కాంగ్రెస్ పార్టీతోనే మనం పోరాటం అని తేల్చిచెప్పారు. పోటీ ఎప్పుడు రెండు ఆలోచన విధానాలు, సిద్ధాంతాలు, సంస్థల మధ్య జరుగుతది అని కేటీఆర్ పేర్కొన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో మిగతా 2లో..

## సీపీఐతో కాంగ్రెస్
# పొత్తు ఖరారు

- కొత్తగూడెం సీటుకు ఒప్పుకున్న సీపీఐ
- కలిసి పోరాడుతామని ఇరు పార్టీల నేతల ప్రకటన
- సీపీఎంతో కూడా చర్చిస్తానన్న రేవంత్ రెడ్డి

2




## బీసీ అధ్యక్షుడిని తొలగించి.. బీసీ సీఎం
# నినాదమా?

- బీజేపీలో చిత్తశుద్ధి ఉంటే బండిని ఎందుకు తొలగించారు
- రాష్ట్రానికి వచ్చేముందు ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి
- బిసి కులగణనపై ఎందుకు వెనకడుగు వేస్తున్నారు
- మీడియా సమావేశంలో నిలదీసిన ఎమ్మెల్సీ కవిత



నేటి ఫోకస్ న్యూస్, నిజామాబాద్-నవంబర్6:

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడుగా ఉన్న ఒక బీసీ వ్యక్తి బండి సంజయ్ ని ఎందుకు తొలగించారో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చే ముందు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా బీసీని తొలగించి, ఇప్పుడు బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెబితే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేది లేదని తెలిసి బీసీకి సీఎం పదవి అని చెప్పడమంటే మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

### బీసీ అధ్యక్షుడిని తొలగించి.. బీసీ సీఎం

# నినాదమా?

(మొదటి పేజీ తరువాయి..)

బీసీలను రాజకీయంగా మభ్యపెట్టడమే అన్నారు. నిజామాబాద్ పార్టీ ఆఫీసులో కవిత సోమవారం మీడియాతో మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్ లో మరొకసారి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణెశిష్ గుప్త భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గణెశిష్ గుప్తా, ఏ జీవన్ రెడ్డిలతో కలిసి కవిత మీడియాతో మాట్లాడారు.గత ఎన్నికల్లో బీజేపీ 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోగా, ఈసారి అన్నిచోట్ల డిపాజిట్లు కోల్పోతుందన్నారు. బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదం, శుష్క నినాదం, శూన్య నినాదం. అది పనికొచ్చే నినాదం కాదన్నారు. ఇకపోతే బీసీ కులగణన ఎందుకు చేపట్టడంలేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. కుల వృత్తులకు చేయూతనివ్వకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుందనిమీడియా సమావేశంలో ధ్వజమెత్తారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ ఎందుకు చేయడం లేదని, ఓబీసీ రిజర్వేషన్లను ఎందుకు సక్రమంగా అమలు చేయడం లేదని కేంద్రాన్ని ఆమె నిలదీశారు. బీసీ కులగణనపై ఇదివరకే సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ కేంద్రాన్ని ప్రశ్నించారు. తాజాగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగారు. దేశంలో బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్, బీజేపీలకు బీసీలపై ప్రేమ వచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సీఎం కేసీఆర్ కి ఎన్నికలు ముఖ్యం కాదని, బీఆర్ఎస్ పార్టీ బీసీలకు చేసినంత మంచి పనులు ఏ పార్టీ చేయలేదన్నారు. జనగణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు తొలగిపోవని తేల్చి చెప్పారు. 2010కి ముందు దాదాపు రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి బీసీ కులగణన చేపట్టారని, కానీ ఇప్పటి వరకు నివేదికను బహిర్గతం చేసే దమ్మూ ధైర్యం లేని పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. రాజ్యసభలో 2010లో మహిళా బిల్లును ఆమోదించినప్పుడు ఓబీసీ మహిళలకు కోటా కల్పించలేమని కూడా కాంగ్రెస్ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి అన్ని వర్గాలకు అవసరమైన పనులను చేస్తున్నారని చెప్పారు. బీసీ కులగణన ఎందుకు చేపట్టలేదో, ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఎందుకు ప్రవేశపెట్టలేదో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని కవిత ప్రశ్నించారు. 2004లోనే ఆర్ కృష్ణయ్యను తీసుకొని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ వినతి పత్రం అందించారు. ఏళ్లు గడిచినా కూడా కాంగ్రెస్, బీజేపీలు అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, విశ్వవిద్యాలయాల్లో ఓబీసీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. కులవృత్తుల కోసం తెలంగాణ సర్కార్ ఎన్నో పథకాలు, కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తమది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని, బీసీల ప్రభుత్వమన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల పోస్టుల్లో ఎంత మంది బీసీలు ఉన్నారని రాహుల్ గాంధీ చాలా అమాయకంగా మాట్లాడుతున్నారు. యూపీఏ హయాం లో బీసీ, ఎస్సీ న్యాయమూర్తులు ప్రాతినిధ్యం పెంచడానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని నిలదీశారు. కామారెడ్డిలో చెల్లని రూపాయి నిజామాబాద్లో ఎలా చెల్లుతుందని షబ్బీర్ అలీపై సెటైర్లు చేశారు. నిజామాబాద్ అర్బన్ నుంచి షబ్బీర్ అలీ చేస్తున్నారని తెలిసిందే. షబ్బీర్ అలీ గతంలో గంప గోవర్ధన్ చేతిలో నాలుగు సార్లు ఓడిపోయారని, ఇప్పుడు గణెశిష్ గుప్త చేతిలో మరోసారి ఓడిపోతారని కవిత అన్నారు.

## సీపీఐతో కాంగ్రెస్ పొత్తు ఖరారు

**నేటి ఫోకస్‌న్యూస్, హైదరాబాద్-నవంబర్6:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న కాంగ్రెస్ సిపిఐతో ఎట్టకేలకు పొత్తు కుదుర్చుకుంది. నిన్న మొన్నటి వరకూ సీపీఐ, సీపీఎం పార్టీలు కాంగ్రెస్‌తో కటీఫ్ అయ్యి.. ఒంటరిగా బరిలోకి దిగుతామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే.. కొన్ని నియోజకవర్గాల్లో కమ్యునిస్టుల ప్రభావితం చేస్తారని విశ్వసించిన కాంగ్రెస్ హైకమాండ్ మరోసారి.. సీపీఐతో సోమవారం నాడు చర్చలు జరిపింది. స్వయంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీపీఐ ఆఫీసుకు వెళ్లి.. కీలక నేతలు కూనంనేని సాంబ శివరావు, చాడ వెంకటరెడ్డిలతో చర్చలు జరిపారు. సుమారు గంటపైగా జరిపిన ఈ చర్చలతో కాంగ్రెస్‌తో పొత్తుపై సీపీఐ ఓకే అన్నది. సుదీర్ఘ చర్చల అనంతరం పొత్తులో భాగంగా సీపీఐకి కొత్తగూడెంతో పాటు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చేందుకు అధిష్టానం అంగీకారం తెలిపింది.ఈ చర్చల అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సీపీఐతో కాంగ్రెస్ పార్టీ చర్చలు సఫలం అయ్యాయి. ఏఐసీసీ ఆదేశాలతో చర్చలు జరిపామని.. చివరికి ఒప్పందానికి వచ్చామన్నారు. తమతో కలిసి నడవడానికి సీపీఐ సిద్ధమైందన్నారు. కొత్తగూడెం నుంచి సీపీఐ పోటీచేస్తుందని.. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సీపీఐ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అధిష్టానం ఓకే అన్నది కానీ.. నియోజకవర్గంలో నేతలు, కార్యకర్తలు ఎలా రియాక్ట్ అవుతారన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చర్చల అనంతరం సీపీఐ ప్రధాన కార్యదర్శి నారాయణ మీడియాతో మాట్లాడారు. 'నెల క్రితం నిచ్చితార్థం అయింది. ఇప్పుడు పెళ్లి ముహూర్తం కుదిరింది. కేసీఆర్ చేతిలో నుంచి తెలంగాణని విముక్తి చేయడం మా లక్ష్యం. ఛత్తీస్ ఘడ్ లో కాంగ్రెస్ పాలన బాగుంది. రాజకీయాలకు మతాన్ని జోడిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్, మజ్లీస్ మూడు ఒక్కటే. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య బంధం ఉంది కాబట్టే కవితని అరెస్ట్ చేయడం మానేశారు. బండి సంజయ్‌కు బండి కట్టి ఇంటికి పంపారు. కేసీఆర్ నియంతృత్వ పోకడకి వ్యతిరేకంగా పోరాడాలి. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. ఫామ్ హౌజ్ పాలనకి వ్యతిరేకంగా పోరాడాలని నారాయణ చెప్పుకొచ్చారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు అనివార్యం అయిందన్నారు. 'కాంగ్రెస్ అధికారం లోకి రావడానికి సానుకూల పవనాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అనుకూల వాతావరణంను చూసి ఇతర పార్టీలు ఆర్టిఫీషియల్‌గా నడుచుకుంటున్నాయి. మునుగోడులో కూడా మేము బీజేపీని ఓడించడానికి పొత్తు పెట్టుకున్నాం. ప్రశ్నించే గొంతుక అసెంబ్లీలో ఉండాలి. తెలంగాణ ప్రజలు ఊపిరి పీల్చుకునే పరిస్తితి లేదు. తమ బాధలు చెప్పుకునే పరిస్తితి తెలంగాణలో లేదు. ప్రశ్నించే గొంతుకులను బీఆర్ఎస్ ప్రభుత్వం నొక్కేసింది. కేంద్రంలో నిరంకుశ పాలన ఉంటే అదే స్థాయిలో బీఆర్ఎస్ ఇక్కడ ఉంది. సీపీఎంతో కూడా ఏదో ఒక అవగాహన వస్తుందని అనుకుంటున్నాం. భవిష్యత్‌లో ఈ స్నేహం ఇలానే కొనసాగాలని అనుకుంటున్నాం. తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో కలిసి వెళ్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది' అని కూనంనేని చెప్పుకొచ్చారు. త్వరలోనే సీపీఎం నేతలతోనూ కాంగ్రెస్ హైకమాండ్, రేవంత్ రెడ్డి చర్చలు జరిపే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పటికే 17 మంది అభ్యర్థులను, మేనిఫెస్టోను కూడా ప్రకటించిన పరిస్థితుల్లో కాంగ్రెస్ జరిపే చర్చలు ఏ మాత్రం వర్కవుట్ అవుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.

### తెగించి కొట్లాడితేనే తెలంగాణ

# సాకారమైంది..



(మొదటి పేజీ తరువాయి..)

మళ్లా వెనక్కి తీసుకున్నారు. మళ్లీ అందరం కలిసి బ్రహ్మాండంగా కొట్లాడితే తప్పని పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేశారు. గద్వాల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. కృష్ణా, తుంగభద్ర అనే రెండు నదుల మధ్య ఉన్న నడిగడ్డను కూడా ఆగం పట్టించారు కాంగ్రెస్ నాయకులు. ఆర్డీఎస్ ఆగం పట్టించిన పార్టీ ఎవరిది..? ఆ చరిత్ర కూడా మీ ముందున్నది. ఆనాడు కరువుతో ఏడ్సినం. ఇక తప్పదు అని చెప్పి.. నేను ఉద్యమం మొదలుపెడితే పిడికెడు మందిమి ఉన్నప్పటికీ నా వెంట మీరంతా నడిచారు. అందరం కలిసి పులిబిడ్డల్లాగా లేచి కొట్లాడితే.. 2004లో తెలంగాణ ఇస్తామని మాటిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పొత్తుతో ఇక్కడ, ఢిల్లీలో గెలిచారు. కాంగ్రెస్ నేతృత్వంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కానీ రాష్ట్రాన్ని ఇవ్వలేదు. ఇవ్వకపోగా అనేక కథలు పడ్డారు. టీఆర్ఎస్ పార్టీని చీల్చే ప్రయత్నం, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేశారు. ఉద్యమాన్ని మలినం పట్టించే ప్రయత్నం చేశారు. చివరకు మంటరేగి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆమరణ దీక్ష పడితే మీరంతా ఎక్కడివారు అక్కడ పులిబిడ్డల్లాగా కొట్లాడితే అప్పుడు దిగొచ్చి ప్రకనట చేశారు. మళ్లీ బ్రహ్మండంగా కొట్లాడితే చిట్టచివరి దశలో తెలంగాణ ఇచ్చారు. ఇందతా చరిత్ర ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. ఆనాటి ఉమ్మడి పాలమూరు జిల్లా నాయకులు నీళ్ల గురించి కొట్లాడలేదు. రఘువీరారెడ్డి వస్తే అనంతపురం దాకా నీళ్లు తీసుకువెళ్లమని మంగళ హారతులు పట్టారు. వాళ్లచరిత్ర ఏందో మీకు తెలుసు. కృష్ణమోహన్ రెడ్డి ఏం చేసిండో.. ఆ చరిత్ర మీ ముందే ఉంది. గతంలో నెట్టెంపాడు కింద 20 వేల ఎకరాలు పారలేదు. ఇవాళ లక్ష 60 వేల ఎకరాలు పారుతుంది. రేలంపాడు రిజర్వాయర్ పెద్దగా చేసి నీళ్లు తీసుకుపోతే గద్వాల పచ్చబడ్డది. గట్టు మండలా నికి నీళ్లు కావాలని గట్టు ఎత్తిపోతల పథకం కూడా తెచ్చాం. పనులు జోరుగా జరుగుతున్నాయి. జిల్లా కేంద్రం చేసుకున్నాం. కలెక్టరేట్ కట్టుకున్నాం. అన్నిరకాలుగా గద్వాల అభివృద్ధి చెందింది. కృష్ణమోహన్ రెడ్డిని దీవించాలని కోరుతున్నాను. గద్వాలలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ వచ్చింది. 300 పడకల ఆస్పత్రి నిర్మాణం జరుగుతోంది. సెంట్రల్ లైటింగ్ చేసుకున్నాం. కొత్త బస్టాండ్ చేసుకున్నాం. జూరాల వద్ద అద్భుతమైన గార్డెన్ చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. పేదల సంక్షేమం చేశాం అని కేసీఆర్ తెలిపారు.

ఈ నియోజకవర్గంలో వాల్మీకి బోయ సోదరులు ఉంటారు. ఆంధ్రాలో ఎస్టీలు, మన వద్ద బీసీలు, రెండు సార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. మోదీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. బహుషా యుద్ధం చేయాల్సి వస్తదేమో. వాల్మికీ బోయల కొంపముంచింది.. ఏపీ మొదటి సీఎం నీలం సంజీవరెడ్డి. వాళ్లను ఆంధ్రాలో ఎస్టీలు పెట్టి, ఇక్కడ బీసీల కింద పెట్టింది. ఈ చరిత్ర కూడా తెలుసుకుని, ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. గద్వాలను గబ్బుపట్టించిన గబ్బునాయాళ్లు ఎవరు అంటూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. సభలో సీఎం మాట్లాడుతూ.. 'ప్రపంచంలో ఉండే అష్టాదశ శక్తి పీఠాల్లో మన జోగులాంబ తల్లి దేవాలయం ఓ శక్తిపీఠం. అందుకే జిల్లాకు జోగులాంబ గద్వాల జిల్లా అని పేరుపెట్టుకున్నాం. జిల్లా పేరు అనుకున్నప్పుడుల్లా అమ్మవారిని స్మరించుకున్నట్లు అవుతుందని ఆ పేరు పెట్టుకున్నాం. గద్వాల చరిత్ర చాలా గొప్పది. ఈ గద్వాల ఊరుపేరే బయటి ప్రపంచంలో మాట్లాడితే విద్వత్ గద్వాల అని మాట్లాడేది. ప్రసిద్ధిగాంచిన తిరుపతి వెంకటకవులను ఈ సంస్థానంలో సన్మానించిన ఘనత చరిత్ర ఉన్నది గద్వాల. ఇంత వరకు బాగేనే ఉంది. గద్వాలను గబ్బుపట్టించిన గబ్బుపట్టించిన గబ్బునాయాళ్లు ఎవరు? సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. నేను ఒక్కటే మనవి చేస్తున్నా. ఎలక్షన్లు వస్తయ్ పోతయ్. ఎట్ల 30 తారీఖున ఓట్లు పడుతయ్ ఎవరో ఒకరు గెలవాలి. ఇది జరిగేదే. మూడు పార్టీల నుంచి ముగ్గురు నిలబడుతరు. ఇంకా ఎవరైనా ఇండిపెండెంట్‌గా ఉంటరు కావొచ్చు. బీఆర్ఎస్ తరఫున మన కృష్ణమోహన్‌రెడ్డి ఉన్నడు. కాంగ్రెస్‌కు ఎవరో ఒకాయన ఉంటడు. బీజేపీకి ఎవరో ఒకరు వస్తరు. ఇక్కడ నిలబడ్డ అభ్యర్థుల గుణం, గణం చూడాలి. ఎలాంటి వ్యక్తులు, మంచేంది.. చెడేంది అన్నది చూడాలి. అన్నింటికన్నా ముఖ్యంగా పార్టీలు ఉన్నయ్. కృష్ణమోహన్‌రెడ్డి వెనుక బీఆర్ఎస్ పార్టీ ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థి వెనుక కాంగ్రెస్ ఉంటుంది. బీజేపీ అభ్యర్థి వెనుక బీజేపీ ఉంటది' అన్నారు. ఆ పార్టీల చరిత్రను ప్రజలు చూడాలి. ప్రజాస్వామ్యంలో ఆ పరిణితి, విచక్షణా జ్ఞానం ఓటర్లకు రావాలి. ఆ పార్టీ నడవడిక ఎలాంటిది? రైతుల గురించి ఏం చేస్తారు? పేద ప్రజల గురించి ఏం చేస్తారు? ఏం ఆలోచన చేస్తారు? రాష్టాన్ని ప్రగతిపథంలో తీసుకుపోయేందుకు ఏం వ్యూహాలు చేస్తారు? అనే ఆలోచన చేయాలి. పార్టీల చరిత్రలన్నీ మీ ముందున్నయ్. కాంగ్రెస్ పార్టీ ఎన్ని దశాబ్దాలు పరిపాలించిందో మీకు చెప్పాల్సిన అవసరం లేదు.బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలన ఎలా ఉందో.. ఈ పార్టీ ఎందుకు పుట్టిందో మీకు తెలుసని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్సే తెలంగాణ

# భవిష్యత్

**నేటి ఫోకస్ న్యూస్, వికారాబాద్-నవంబర్6:**

కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ భవిష్యత్ అని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం రాబోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ యువతకు ఉద్యోగాలు అందించేందుకు జరుగుతున్న పోరాటమే ఈ ఎన్నికలు. ఇవి మన భవిష్యత్తును తీర్చిదిద్దు తాయని రేవంత్ పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా కొడంగల్ లో ఆయన సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న రేవంత్ అనంతరం తన నియోజకవర్గానికి వెళ్లారు. కొడంగల్ హెలీప్యాడ్ నుంచి నేరుగా గడీబాయి శివాలయానికి చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం భారీ వాహన శ్రేణితో సభా ప్రాంగాణానికి వెళ్లారు. అక్కడ ప్రసంగం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆర్వో కార్యాలయానికి వెళ్లారు. నిబంధనలను అనుసరించి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల్లో తనను గెలిపిస్తే కొడంగల్ కు కృష్ణా జలాలు తీసుకొస్తామని రేవంత్ చెప్పారు. ఇక్కడ బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని వివరించారు. కొడంగల్ లో ప్రతి బిడ్డా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడేనని, కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది. కొడంగల్ బిడ్డకు రాష్ట్ర నాయకత్వం లభించబోతోంది. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ ప్రజల కష్టాలు తీరుస్తానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల్లో తనను మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రజలకు పిలుపు నిచ్చారు. కర్ణాటక పీసీసీ అధ్యక్షుడికి లక్షా 20 వేల మెజార్టీ వచ్చిందని, కొడంగల్ తనకు అంతకంటే ఎక్కువ మెజార్టీ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది ప్రజల కోసమేనని, తన కోసం కాదని అన్నారు. కొడంగల్ లో గతంలో బీఆర్ఎస్ ను గెలిపించినా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. 'కొడంగల్ లో పోటీ చేయాలని కేసీఆర్, కేటీఆర్ కు సవాల్ విసిరినా స్వీకరించలేక పోయారు. ఐదేళ్లలో ఏమైనా అభివృద్ధి జరిగిందా.? కొడంగల్ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ మళ్లీ ఓట్లు ఎలా అడుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ను కొడంగల్ ప్రజలు కడుపులో పెట్టుకుని చూసుకుంటే ఆయన ఇక్కడి అభివృద్ధిని విస్మరించారని రేవంత్ మండిపడ్డారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే ఒక్కసారైనా కొడంగల్ అభివృద్ధి గురించి మాట్లాడారా.? అని ప్రశ్నించారు. తనకు పదవి లేకపోయినా ఇక్కడి ప్రజలు అండగా నిలబడ్డారని, ఇప్పుడు కూడా ఆ మద్దతు అలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కొడంగల్ ఆత్మ గౌరవం కోసం శాసనసభలో తాను పోరాడినట్లు గుర్తు చేశారు. 'చీలిపోతే కూలిపోతాం.. కూలిపోతే జీవితాలు నాశనం అవుతాయి.' అని అన్నారు. ఈ ఎన్నికలు కొడంగల్ – కేసీఆర్ కు మధ్య జరుగుతున్నాయని, చరిత్రను తిరగరాస్తాయని పేర్కొన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ, జూనియర్ కాలేజీ ఇవ్వకుండా సీఎం కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు.

### ఎర్రబెల్లి ఏడోసారి

# గెలిచేనా?

(మొదటి పేజీ తరువాయి..)

తంతరా..? యతిరాజారావు రికార్డు బ్రేక్ చేయబోతున్నారా..? అని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు.

**ఎర్రబెల్లి దయాకర్‌రావు రాజకీయ నేపథ్యం..**

ఎర్రబెల్లి తన రాజకీయ ప్రస్థానాన్ని 1982లో ప్రారంభించారు. తెలుగు దేశం పార్టీలో చేరిన ఆయన 1987లో కల్లెడ సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై వరంగల్ డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 1994 సాధారణ ఎన్నికల్లో తొలిసారి వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999, 2004లో వరుసగా వర్ధన్నపేట శాసనసభ్యులుగా విజయం సాధించారు. 2008లో వరంగల్ పార్లమెంట్‌కు జరిగిన ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా గెలిచారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంగా మారింది. అప్పటి వరకు ఉన్న చెన్నూరు నియోజకవర్గం పాలకుర్తిగా అవతరించింది. 2009 సాధారణ ఎన్నికల్లో దయాకర్ రావు పాలకుర్తి నుంచి పోటీ చేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014లో 5వ సారి టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం, 2016లో ఫిబ్రవరి 25న టీఆర్ఎస్‌లో చేరారు. 2018లో పాలకుర్తి నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి 53,062 ఓట్ల భారీ మెజార్టీతో 6వ సారి ఎమ్మెల్యేగా గెలిచి డబుల్ హ్యాట్రిక్ కైవసం చేసుకున్నారు. 2019 ఫిబ్రవరి 19న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాజకీయ జీవితంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టడం బీఆర్ఎస్ గవర్నమెంట్‌లోనే తొలిసారి. గతంలో టీడీపీలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ మంత్రి పదవి వరించలేదు.

**చెన్నూరు నియోజకవర్గం చరిత్ర ఇదే..**

పాలకుర్తి నియోజకవర్గం గతంలో చెన్నూరు పేరుతో ఉండేది. 1957లో చెన్నూరు నియోజకర్గం ఏర్పడింది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా చెన్నూరు రద్దయి.. పాలకుర్తి నియోజకవర్గంగా అవతరించింది. ఇక చెన్నూరు నియోజకవర్గానికి 12 సార్లు ఎన్నికలు జరగ్గా, కాంగ్రెస్, కాంగ్రెస్(ఐ) అభ్యర్థులు ఐదుసార్లు గెలుపొందగా, టీడీపీ నాలుగుసార్లు, సోషలిస్ట్, పీడీఎఫ్, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక్కోసారి విజయం సాధించారు. 1957 ఎన్నికల్లో పీడీఎఫ్ నుంచి కే వెంకటకృష్ణ ప్రసాద్.. కాంగ్రెస్ అభ్యర్థి ఎన్ యతిరాజారావుపై గెలుపొందారు. 1962లో సోషలిస్టు పార్టీ నుంచి యతిరాజారావు.. కాంగ్రెస్ అభ్యర్థి ఎం వెంకట్రామయ్యపై విజయం సాధించారు. 1967లో ఎన్. విమలాదేవి(కాంగ్రెస్), 1972లో కే మధుసూదన్ రెడ్డి(ఇండిపెండెంట్), 1975లో యతిరాజారావు(ఉప ఎన్నికలో ఏకగ్రీవం) గెలుపొందారు. ఇక 1978 నుంచి 1994 వరకు వరుసగా ఐదుసార్లు యతిరాజారావు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తూ వచ్చారు. 1999లో టీడీపీ నుంచి ఎన్ సుధాకర్ రావు, 2004లో దుగ్యాల శ్రీనివాస్ రావు(కాంగ్రెస్) గెలుపొందారు. 2009లో చెన్నూరు పాలకుర్తిగా మారిన తర్వాత.. 2009, 2014, 2018 ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు విజయం సాధిస్తూ వచ్చారు. వర్ధన్నపేట నుంచి మూడుసార్లు, పాలకుర్తి నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయాన్ని అందిపుచ్చుకున్న ఎర్రబెల్లి ఏడోసారి అసెంబ్లీకి పోటీ పడుతున్నారు. గతంలో చెన్నూరు నుంచి ఏడుసార్లు అసెంబ్లీకి ఎన్నికైన యతిరాజారావు రికార్డును ఇప్పుడు ఎర్రబెల్లి రికార్డు చేయబోతున్నారా..? అనే విషయం తేలాలంటే డిసెంబర్ 3వ తేదీ వరకు ఊపిరి బిగపట్టాల్సిందే.

### ఎన్నికల్లో కాంగ్రెస్‌తోనే

# మా పోటీ..

(మొదటి పేజీ తరువాయి..)

కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో వేములవాడ, సిరిసిల్ల.. ఇలా మానేరు వాగు వెంట ఉన్న ప్రతి ఊరు ఉర్రుతలూగించిందని కేటీఆర్ గుర్తు చేశారు. మీరంతా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. మీరందరూ 2014లో ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ చాలా కష్టపడ్డారు అని కేటీఆర్ గుర్తు చేశారు. దొరల తెలంగాణ కావాల్నా..? ప్రజల తెలంగాణ కావాల్నా..? అని రాహుల్ గాంధీ అంటున్నారు. మీ సవాల్‌ను తెలంగాణ సమాజం స్వీకరిస్తున్నారు. ఢిల్లీ దొరలకు, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మధ్య జరిగే ఎన్నిక ఇది. ఢిల్లీ దొరల సంగతి తెలంగాణ చూసింది. మీ మెడలు వంచింది. బీజేపీకి, కాంగ్రెస్‌కు తెలంగాణ సమాజం తప్పకుండా బుద్ధి చెప్తది. ఢిల్లీకి, తెలంగాణకు మొదట్నుంచి పడదు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాద్ స్టేట్ పేరిట 1956లో ఒక ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాదణ ఉండే. వృద్ధిలో ఉండే. నాటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు గోదావరి, కృష్ణా ప్రాజెక్టులకు రూపకల్పన చేసి అన్ని ఆలోచనలు చేసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు.

నాడు మద్రాస్‌తో కలిసి ఉన్నఆంధ్ర ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. కర్నూల్ రాజధాని ఉండే. టెంట్లు వేసుకుని సచివాలయం మూడేండ్లు నడిపారు. మనం ఏమో అప్పటికే జోర్దార్ ఉన్న హైదరాబాద్ రాష్ట్రం ముందుకు పోతుంది. కాంగ్రెస్ పెద్దలను ఏపీ పెద్దలు ఒప్పించారు. రాహుల్ ముత్తాత నెహ్రూను ఒప్పించి, మెప్పించి, ఆగం చేసి తెలంగాణలో ఆంధ్రాలో కలిపే కుట్ర చేశారు. కుట్ర చేయంగానే 1952లోనే విద్యార్థులు, యువకులు తిరబడగ్గారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం ప్రారంభించారు. ఆ ఉద్యమంలో ఐదుగురి పిల్లల్ని ఢిల్లీ దొర నెహ్రూ పిట్టల్లా కాల్చిచంపించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణను, ఆంధ్రాను కలపొద్దని ఫజల్ అలీ చెప్పినప్పటికీ వినకుండా బలవంతంగా కలిపారు. బలవంతపు పెళ్లి చేసుకుంటూ.. ఖలీల్‌వాడీ మైదానంలో నెహ్రూ మాట్లాడుతూ.. అమాయకపు ఆడపిల్ల పెళ్లి అతి హుషారు పిల్లాడితో పెళ్లి చేస్తున్నా అని నెహ్రూ అన్నారు. సంసారం జరిగితే మంచిదే. లేదంటే విడాకులు తీసుకోవచ్చు అని నెహ్రూ మంత్రం చదివారు. ఆయన ఊహించినట్టే 12 ఏండ్లు గడవకముందే 1968లో తెలంగాణ తిరగబడ్డది. మాకు అన్యాయం జరుగుతంది. తెలంగాణ కావాలని కొట్లాడారు. 370 మంది పిల్లల్ని పిట్టల్ల కాల్చిచంపింది ఇందిరాగాంధీ ఢిల్లీ దొరసాని. తెలంగాణ ప్రజా సమితి నాయకత్వంలో మర్రి చెన్నారెడ్డి 11 మంది ఎంపీలను గెలిపించారు. మా తెలంగాణ మాకు కావాలని గెలిపిస్తే.. ఇందిరమ్మ 11 మంది ఎంపీలను గుంజుకెళ్లి కాంగ్రెస్ లోకలిపి తెలంగాణ ఆకాంక్షలను అణగదొక్కింది అని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ తర్వాత కలిసోచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు పుట్టిండు అన్నట్టు 2001లో గులాబీ జెండా ఎగిరింది కేసీఆర్ నాయతక్వంలో. 14 ఏండ్ల పాటు కేసీఆర్, విద్యార్థులు, యువకులు రాష్ట్రం మొత్తం ఒక్కటై కదిలింది. జిల్లా పరిషత్ ఎన్నికల్లో జెండా పాతినం. ఆ సమయంలో కాంగ్రెస్‌కు దిక్కు లేదు. తెలంగాణ ఇస్తమని చెప్పి, టీఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నారు. నమ్మి పొత్తు పెట్టుకుంటే.. వందల మంది ప్రాణాలను తీసుకుంది సోనియమ్మ. ఉత్తగనే తెలంగాణ రాలేదు. ఇన్ని ప్రాణాలు పోతే, చాలా మంది కష్టపడితే, కేసీఆర్ నిరాహార దీక్షతో తెలంగాణ అట్టుడికితే ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు. ఇవ్వకపోతే వీపు చింతపండు అయితది.. చంపి పాతరేస్తరు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను అని రాష్టాన్ని ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు.

### డబ్బు, కమీషన్ల కోసమే

# మేడిగడ్డ ప్రాజెక్టు కట్టారు

- తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి
- టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శ

**నేటి ఫోకస్ న్యూస్, జయశంకర్ భూపాలపల్లి-నవంబర్6:**

రాష్ట ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టును డబ్బు, కమీషన్ల కోసం తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శించారు. అందుకే బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజాస్వామ్య తెలంగాణను ఏర్పాటు చేసేందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్‌ను ఓడించకపోతే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని.. ఓడించగలిగితేనే భవిష్యత్‌లో పురోగతినే ఉంటుందని కోదండరాం అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ గురించి నిపుణుల కమిటీలు చెప్పిన విషయాలు తప్పని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం.. అసలు జరిగిన విషయం చెప్పక పోవడమే చోద్యంగా ఉందన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కోదండరాం డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించినపుడు.. 7వ బ్లాక్‌లో 20 పియర్, బ్రిడ్జ్ కుంగిపోయి గేట్ వంగి పోయి కనబడినట్లు తెలిపారు. బ్లాక్ మొత్తం 10 మీటర్ల లోతు నుంచి బేస్ ఏర్పాటు చేసి పియర్లు నిర్మించారని, దానివల్ల మొత్తం బ్లాక్ కొత్తగా నిర్మాణం చేపట్టవలసి వస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిపుణులు ఏమీ చూడకుండానే నష్టం వాటిల్లిందని చెప్పారని బ్రిడ్జ్‌కు ఉన్న రెండు పలకల మధ్య ఏర్పడిన ఖాళీ స్థలం నుంచి చూస్తే ఏం తెలుస్తుందని అధికారులు అనడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కట్టిన ప్రాజెక్టులు, డ్యామ్‌లు పటిష్ఠంగా ఉన్నాయని.. కానీ నాలుగేళ్లకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని పేర్కొన్నారు. రూ.లక్షల కోట్ల ప్రజాధనం వృధా చేసిన కారకులు ఎవరో గుర్తించి శిక్షించాలని.. నిపుణులతో కూడిన జ్యూడీషియరి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని కోదండరాం డిమాండ్ చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన అంతం కావడానికి తెలంగాణ జన సమితి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం జరిగిందని కోదండరాం తెలిపారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్న క్రమంలో ఆ పార్టీకి తమ తరఫున 6 ప్రతిపాదనలు ప్రతిపాదించామని అన్నారు.

# హాట్ టాపిక్‌గా కామారెడ్డి సీటు

- కెసిఆర్ పోటీతో సర్వత్రా ఆసక్తి
- రాష్ట్రం యావత్తూ రెండో సీటుపై ఉతంఠ
- రేవంత్ తదితరులు రంగంలోకి రావడంతో మరింత జోష్

(నేటి ఫోకస్ న్యూస్–కామారెడ్డి,నవంబర్6)



రాష్ట్ర రాజకీయాల్లో కామారెడ్డి సీటు ఇప్పుడు హాట్ టాపిక్‌మారింది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేయడమే ఇందుకు కారణం. దీంతో ఉమ్మ డి నిజామాబాద్ జిల్లా కూడా ప్రధానంగా అందిర దృష్టిని ఆకర్షిస్తోంది. ఇకపోతే కెసిఆర్‌పై పోటీ చేసేం దుకు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు ఇక్కడి నుంచి పోటీకి సై అంటుండగా, తమ డిమాండ్ల సాధన కోసం ప్రయత్నిస్తున్న వివిధ వర్గాలు సైతం కామారెడ్డి వైపు చూస్తున్నాయి. అసెంబ్లీ ఎన్ని కల్లో ఇక్కడి నుంచి బీఆర్ఎస్ తరఫున సీఎం కేసీఆర్ బరిలో నిలువనుండగా, తాజాగా కాంగ్రె స్ తరఫున ఇక్కడి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేస్తారనే ప్రచారం జరుగు తోంది. కేసీఆర్‌ను కట్టడిచేయడానికి ఇక్కడ రేవంత్ రెడ్డిని పోటీకి దింపాలని అధిష్టానవర్గం భావిస్తుందనే ప్రచారం జరుగు తోంది. అధిష్టానం ఆదేశిస్తే తాను పోటీకి సిద్ధమని రేవంత్ రెడ్డి సైతం పేర్కొన్నారు. అలాగే గజ్వేల్ నుంచి కెసిఆర్‌పై ఈటెల రాజేందర్ పోటీకి దిగారు. మరోవైపు గజ్వేల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం కేసీఆర్.. అక్కడ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండరనే అపవాదు ఉంది. దీనినే ప్రతిపక్ష లీడర్లు ప్రజల్లోకి తీసుకెళు తున్నారు. కేసీఆర్ ఒకవేళ రెండుచోట్ల గెలిచి కామారెడ్డి సీటును వదులుకుంటే ఉప ఎన్నికల తలనొప్పి తప్పదని చెప్తున్నారు. మొత్తంగా ఇప్పు డు తెలంగాణలో ఈ రెండు సీట్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఇప్పుడు కామారెడ్డి అన్నది అందరి దృష్టిలో చర్చగా మారింది. కెసిఆర్ ఇక్కడి నుంచి ఎందుకు పోటీ చేస్తున్నా రన్నదానికి నేటికీ సమాధానం లేదు. కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న క్రమంలో మారిన సమీకరణల నేపథ్యంలో రేవం త్ ఇక్కడి నుంచి పోటీ చేయబోతు న్నారు. ఇక్కడ అపేన నామినేషన్ వేయబోతున్నారు. అదేరోజు కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించ బోతు న్నది. అలాగే కర్నాటక సిఎం సిద్దరామయ్య హాజ రవుతున్నారు. ఇకపోతే కామారెడ్డి నుంచి ప్రజా శాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్?కూడా పోటీకి సై అంటున్నారు. కామరెడ్డి మాస్టర్ ప్లాన్ బాధిత రైతులు కేసీఆర్ పై వంద నామినేషన్లు వేస్తామని ఇటీవల ప్రకటించారు. రాజకీయ పార్టీలే కాకుండా వివిధ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారు సైతం ఇక్కడి నుంచి బరిలో నిలుస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో కామరెడ్డిని బిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసు కుంది. అలాగే ఉమ్మడి నిజామాబాద్ ఇప్పుడా పార్టీకి ప్రతిష్టాత్మక రణక్షేత్రంగా మారింది. దీంతో కెసిఆర్ ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో రెండుసార్లు పర్యటించారు. కెటిఆర్ కూడా పర్యటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి బరిలో దిగిన సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో మంత్రి కేటీఆర్ చెమటోడుస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉండడం, ఇక్కడ సీఎం ఓడిపోతే బీఆర్ఎస్ పరువు పోతుందనే భయంతో తన సొంత నియోజకవర్గం సిరిసిల్ల కన్నా కామారెడ్డిపైనే కేటీఆర్ ఎక్కువ ఫోకస్ పెడ్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లాంటి కీలక నేతలు ఉన్నప్పటికీ కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలన్నింటినీ కేటీఆర్ తన చేతుల్లోకి తీసు కుని నడిపిస్తున్నారు. ఇప్పటికే ప్రతి 100 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించిన ఆయన.. ప్రచార, బూత్, గ్రామ, మండల కమిటీలు సమన్వయంతో పనిచేసేలా నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అసంతృప్తులను పిలిపించుకొని మా ట్లాడుతున్నారు. నియోజకవర్గంలోని ప్రముఖు లతో వరుసగా భేటీ అవుతున్నారు. కామారెడ్డి మాస్టర్ పఎ÷–లాన్ బాధిత రైతు కమిటీ ప్రతి నిధులతోనూ ఇటీవల చర్చలు జరిపి మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మండ లాల వారీగా రివ్యూలు, ఆకస్మిక పర్యటనలు చేస్తు న్నారు. తాను ఈసారి గజ్వేల్‌తో పాటు కామా రెడ్డిలోనూ పోటీచేస్తానని ఆగస్టు 21న సీఎం కేసీఆర్‌ప్రకటించారు. అప్పటి నుంచి కామారెడ్డి వ్యవహారాలన్నింటినీ కేటీఆరే పర్యవేక్షిస్తున్నారు. అన్ని నియోజకవర్గాలకు పార్టీ ఇన్‌చార్జిలను ప్రక టించగా కామారెడ్డి బాధ్యతల్ని మంత్రి కేటీఆర్ తీసుకున్నారు. నియోజకవర్గంలో తరుచూ పర్య టిస్తూ స్థానిక నేతల్ని సమన్వయం చేసుకుంటూ గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. అక్టోబర్ 7న నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. యుద్ధ నియోజకవర్గ స్థాయిలో సమన్వయ కమిటీ నియ మాకాన్ని చేపట్టారు. అసంతృప్తులతో మీటింగ్ పెట్టి బుజ్జగించడంతో పాటు స్థానికంగా బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి చేరికలను పెంచేశారు. మండలాలు, టౌన్‌కు చెందిన ముఖ్య నేతలను హైదరాబాద్‌పిలిపించుకొని రివ్యూ చేశారు. గత ఎన్నికల్లో బూత్‌ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు తెప్పించుకొని ఇన్‌చార్జిలకు కొత్త టార్గెట్లు ఇచ్చారు. ఎక్కువ ఓట్లు సాధించడం ఎలాగో సూచనలు ఇచ్చారు. తాజాగా కామారెడ్డి నియోజ కవర్గంలో పర్యటించి, మండలాల వారీగా సభ లు ఏర్పాటు చేశారు. మాచారెడ్డి, కామారెడ్డి, భిక్కనూ సభల్లో పాల్గొన్న కేటీఆర్.. శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అధికార పార్టీపై వివిధ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా తొమ్మిది గ్రామాల రైతులు రోజుల తరబడి ఉద్య మించారు. ఈ పోరాటంతో కేసీఆర్ ప్రభుత్వం దిగొచ్చింది. ప్లాన్ రద్దు చేస్తున్నట్లు మున్సి పాల్టీ లో తీర్మానం కూడా చేయించింది. ఆందోళన కారులకు ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే కావడంతో మరోసారి రైతు ఐక్య కార్యచరణ కమిటీ ప్రతినిధులు రంగంలోకి దిగారు. రద్దుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, లేదంటే తమ తరపున వంద మందితో నామినేషన్లు వేయి స్తామని హెచ్చరించారు. దీంతో కేటీఆర్ ఈ కమిటీ ప్రతినిధులను హైదరాబాద్‌కు పిలిపిం చుకొని మాట్లాడారు. ప్లాన్ రద్దుచేస్తామని హా మీ ఇచ్చారు. కానీ, ఇలాంటి హామీలను రైతులు ఎంతవరకు నమ్ముతారనే ప్రశ్న ఉత్పన్న మవుతోంది.

## కొడంగల్ ప్రజలు ఆలోచన చేయాలి : రేవంత్ రెడ్డి



(నేటి ఫోకస్ న్యూస్–వికారాబాద్, నవంబరు 6)

నామినేషన్ వేసేందుకు తన సొంత నియోజ కవర్గమైన కొడంగల్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఆయనకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సం దర్భంగా రేవంత్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాద బలంతో ముందుకు నడుస్తున్నానన్నారు. కొడం గలు ప్రజలు తనకు ఇచ్చిన హోదా, పదవి మీదే నన్నారు. కొడంగల్ ప్రతి బిడ్డా పీసీసీ అధ్యక్షు డేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొడంగల్‌ను గజ్వేల్.. సిరిసిల్ల.. సిద్దిపేట లాగా అభివృద్ధి చేస్తా మని.. కృష్ణా నీటిని తెస్తామని చెప్పి గెలిచా రన్నారు. ఆ మాటలు నమ్మి గురునాథ్ రెడ్డి బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేశారని.. కానీ అవన్నీ మోసపు మాటలుగానే మిగిలాయన్నారు. గొల్ల కు రుమలు డీడీలు కట్టారు కానీ ఒక్క గొర్రె కూడా ఇవ్వలేదని రేవంత్ తెలిపారు. "2009లో కరీంనగర్ నుంచి కేసీఆర్ పారిపోయి పాలమూ రుకు వస్తే మేము కడుపులో పెట్టుకుని గెలిపిం చినం. కొడంగల్ నుంచి పోటీ చేయమని నేను కేసీఆర్‌కు సవాల్ విసిరితే.. ఇక్కడ ఇచ్చిన ఒక్క మాట కూడా నెరవేర్చలేదు. కనుక ఇక్కడి నుంచి కేసీఆర్ పోటీ చేయడం లేదు. ఈ ఎన్నికలు మన కొడంగల్‌కు ప్రత్యేక గుర్తింపును తెస్తాయి. మన ను చరిత్రలో నిలబెడతాయి. ఇక్కడి ఎమ్మెల్యే ఒక్కసారి కూడా కొడంగల్ కోసం అసెంబ్లీలో అడగలేదు. మరి ఇపుడు ఓట్లు ఎట్లా అడుగు తాడు? కొడంగల్ కోసం నేను, గురునాథ్ రెడ్డి.. నందారం కుటుంబం ఏకమయ్యాం. మీరంతా కూడా ఏకం కావాలి. కర్ణాటకలో పీసీసీ అధ్యక్షు డు డీకే శివకుమార్‌కు లక్షకు పైగా మెజారిటీ ఇచ్చారు. మరి ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి అంతకన్నా ఎక్కువగా మెజారిటీ ఇప్పించాలి. ఇక్కడ అన్ని అభివృద్ధి పనులు కోసం నేను బాధ్యత తీసుకుంటా" అని రేవంత్ పేర్కొన్నారు.

## చిల్లర మాటలకు లొంగిపోవద్దు : మంత్రి కేటీఆర్

- సీఎం కేసీఆర్ పాలనలో ఎటుచూసినా తాగు, సాగునీరు

(నేటి ఫోకస్ న్యూస్–సిరిసిల్ల,నవంబరు6)



కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమైపోతామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, ప్రజలు ఒక్క సారి ఆలోచించారని చెప్పారు. బీఆర్ఎస్ పాల నలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నా రని చెప్పారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ టెక్ సెల్‌వింగ్‌ను మంత్రి కేటీఆర్ ప్రా రంభించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాద రంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సిఎం పాలనలో ఎటూ చూసినా సాగునీరు, తాగురు సమృద్ధిగా కరెంటు, సుభిక్షంగా పంట లు పండుతున్నాయని, కడుపునిండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ తొమ్మి దిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా కులాల పేరుతో కుంపట్లు పెట్టలేదని, మతాల పేరుతో మంటలు పెట్టలేదని చెప్పారు. ప్రాం తం పేరుతో పంచాయతీలు పెట్టే ప్రయత్నం చే యలేదని తెలిపారు. అభివృద్ధే కులంగా, సంక్షే మమే మతంగా పరిపాలన సాగించారని వెల్లడిం చారు. అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు చాలా మంది చాలా ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నారని విమర్శించారు. మన బతుకులు బాగుచేసిన, తాగు నీరు, సాగునీరు ఇచ్చి మన కండ్లముందే వ్యవసాయాన్ని బాగుచేసిన కేసీఆర్ గురించి తప్ప మరొకరి గురించి ఆలోచించాల్సి అవసరం లేదన్నారు. కష్టపడి తెచ్చుకున్న తెలం గాణను కాంగ్రెస్, బీజేపీ చేతిలో పెడితే ఆగమై తదని చెప్పారు. ఈ ఎన్నిల్లో సిరిసిల్ల నుంచి మొ దలయ్యే జైత్రయాత్రతో రాష్ట్రంలో బీఆర్ఎస్ సెంచరీ దాటాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్య మంత్రి కావాలన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నాలు గు జిల్లాలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని చెప్పారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవ్వ డం ఖాయమన్నారు. ఏది మంచి, ఏది చెడో సిరిసిల్ల ప్రజలకు తెలుసని మంత్రి కేటీఆర్ అన్నారు.

## రాముల్మకు అవమానం తప్పదా.?

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్,నవంబరు6)

విజయశాంతి ఒకప్పుడు స్టార్ క్యాంపెయి నర్. ఆమె అభిమానులందరూ ముద్దుగా రాముల మ్మ అని పిలుచుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్ప టికీ బోలెడంత మంది అభిమానులు ఉన్నా రు. అంతటి ఫాలోయింగ్ ఉన్న ఆమె పట్ల పువ్వు పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇది వ్యూహాత్మక మా? లేదంటే పక్కా ప్లాన్‌తో ఇలా చేశారో తెలి యదు గానీ.. బీజేపీ స్టార్ క్యాంపెయినర్ లిస్టులో రాములమ్మ ఊసే కనిపించలేదు. ఒకప్పుడు కాం గ్రెస్‌లో ఆమే స్టార్ క్యాంపెయినర్. అలాంటిది కాషాయ పార్టీ మాత్రం ఆమెను పక్కనపెట్టేసింది. దీనికి ఈ పార్టీ సీనియర్లు కొందరు గట్టు దాటడ మే కార ణంగా తెలుస్తోంది. ఇటీవల కోమటిరెడ్డి రాజగో పాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఊహించ ని విధంగా హస్తం గూటికి చేరిపోయారు. అదే కోవలో విజయశాంతి కూడా ఉన్నట్లు కమలం పార్టీ భావిస్తున్న ట్లుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే బీజేపీ స్టార్ క్యాంపెయినర్ లిస్టులో రాముల మ్మకు చోటు దక్కనట్లుగా సమాచారం.

**40 మందితో బీజేపీ లిస్టు :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున 40 మంది ప్రచారం చేయనున్నారు. ఈ లిస్ట్‌లో ప్రధాని మోదీ, నడ్డా, రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, యూపీ సీఎం యోగీ ఆదిత్య నాథ్, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప సహా పలువురు జాతీయ నేతలు ఉన్నారు. క్యాంపెయినర్ లిస్ట్‌లో రాష్ట్రం నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈట ల, రాజాసింగ్, లక్ష్మణ్, డీకే అరుణ, ఎంపీ అర్వింద్, జితేందర్ రెడ్డి, కొండా విశ్వేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు. బీజేపీ స్టార్ క్యాంపెయినర్ లిస్టులో విజయశాంతికి చోటు దక్కలేదు. పైగా అభ్యర్థిగా ఏ నియోజకవర్గం కూడా కేటాయిం చలేదు. మరీ బీజేపీలో ఉంటారా? లేదంటే గట్టు దూకేస్తారో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.

## నాగర్ కర్నూల్‌లో తల్లీకూతుళ్లు మృతి

(నేటి ఫోకస్ న్యూస్–నాగర్ కర్నూల్,నవంబరు6)

బట్టలు ఉతకడానికి చెరువుకు వెళ్లిన తల్లీకూతుళ్లు మృతి చెందారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనోలు గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. నాగనోలు గ్రామానికి చెందిన నారమ్మ(55), ఆమె కూతురు సైదమ్మ(37) శనివారం బట్టలు ఉతకడానికి సమీపంలోని చెరువులోకి వెళ్ళగా ప్రమాదవశాత్తు చెరువులో పడ్డారు. గమనించిన స్థానికులు కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. ఆదివారం వారి మృతదేహాలను వెలికి తీశారు. సైదమ్మ భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మహమ్మద్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు..

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్,నవంబరు6)



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. హెచ్‌సీఏ లో భారీ అవినీతి జరిగిందని ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదు చేశారు. మరోవైపు తనపై నమోదైన నాలుగు కేసుల్లో బెయిల్ కోసం మల్కాజ్‌గిరి కోర్టును ఆయన ఆశ్రయించారు.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉప్పల్ స్టేడియంలో వివిధ సామగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అజారుద్దీన్‌పై ఆరోపణలు వచ్చాయి. హెచ్‌సీఏలో కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ చేశారని.. టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై కేసు నమోదు అయింది. అగ్నిమాపక పరికరాలు, క్రికెట్ బంతులు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రితో సహా అనేక పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు తేలడంతో రాచకొండ పోలీసులు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మరోవైపు నవంబర్ 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అజారుద్దీన్ సిద్ధమైన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేయాలని భావిస్తున్నారు.



## ఇప్పటికైనా తెలంగాణతో సంబంధం ఉందని ఒప్పుకుంటావా సజ్జల: షర్మిల

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్, నవంబరు6):

ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల కౌంటర్ ఇచ్చారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఏపీ పరిస్థితి ఎలా ఉందో సీఎం కేసీఆరు ప్రతీ బహిరంగ సభలో చెప్తున్నారని.. ముందు సజ్జల దీనికి సమాధానం చెప్పాలన్నారు. ఒకప్పుడు తాను పార్టీ పెడితే తెలంగాణాలో షర్మిలకు ఏం సంబంధం అని సజ్జల అన్నారని.. ఇప్పుడు తెలంగాణ ప్రజలతో తనకు సంబంధం ఉందని సజ్జల ఒప్పుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఏపీ పరిస్థితిపై అక్కడి నేతలు ఆలోచిస్తే మంచిది తెలంగాణ గురించి వాళ్లకు అనవసరమన్నారు. లెఫ్ట్ పార్టీల దగ్గరకు వెళ్లి మద్దతు అడుగుతున్న కాంగ్రెస్ నేతల్లో కొందరికి పదవి భయం పట్టుకుందని తెలిపారు. తాను కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చింది నిజమని.. దానికోసం ప్రచారం కూడా చేస్తానని వెల్లడించారు. కొన్ని కారణాల వాళ్ళ కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని అనుకున్నామని.. కొంత మంది వాళ్ళ స్వార్థం కోసం పార్టీ విలీనం కాకుండా అడ్డుకున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలి

(నేటి ఫోకస్ న్యూస్–వరంగల్,నవంబరు6)

పదేండ్ల ప్రస్థానంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలని, తన బలం..బలగం నియోజకవర్గ ప్రజలేనని పరకాల ఎమ్మెల్మే అన్నారు. సంగెం మండలం తిమ్మాపూర్, గాంధీనగర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులతో కుంకమదిద్దారు. కోలాటలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఒక్కొక్కటిగా వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోనే కాకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోనే కాంగ్రెస్ పార్టీ కాపీ కొట్టిందన్నారు. మీ అందరి సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. మండలంలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో నియోజకవర్గానికి చెందిన మహిళలకు, యువతకు ఉద్యోగాల నియామకంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి దీవిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని, మీకు అండగా ఉంటానని తెలిపారు.

## కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం

(నేటి ఫోకస్ న్యూస్–హైదరాబాద్,నవంబరు6)

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. అప్రమత్తంగా వ్యవహరించిన పైలెట్ వెంటనే లోపాన్ని గుర్తించి హెలిక్యాప్టర్‌ను తిరిగి ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు క్షేమంగా మళ్లించాడు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి హెలిక్యాప్టర్‌లో దేవరకద్రకు బయలుదేరిన కాసేపటికే ఈ ఘటన చోటుచేసుకుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దేవరకద్ర, నారాయణపేట, మక్తల్, గద్వాల్ నియోజకవర్గాల్లో? జరిగే ప్రజా ఆశీర్వాద సభల్లో ఇవాళ సీఎం కేసీఆర్ ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపంతో ఆయన పర్యటన ఆలస్యమైంది. అయితే సీఎం తన పర్యటనను రద్దు చేసుకోలేదని, మరో హెలిక్యాప్టర్ రాగానే యథావిధిగా కొనసాగిస్తారని అధికారులు తెలిపారు.




## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ దాఖలు

(నేటి ఫోకస్ న్యూస్–పాలకుర్తి,నవంబరు6)

బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. పాలకుర్తిలోని తహశీల్దార్ కార్యాలయంలో మొదటి సెట్ నామినేషన్ సమర్పించారు. అంతకుముందు సోమేశ్వర శ్రీ లక్ష్మినరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన.. పట్టణంలో భారీ ర్యాలీ తీశారు. కార్యర్తలు, అభిమానులతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 1994 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. 1994లో తొలిసారి వర్ధన్నపేట నుంచి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1999, 2004లో కూడా అదే నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంగా మారింది. అప్పటివరకు ఉన్న చెన్నూరు నియోజకవర్గం పాలకుర్తిగా అవతరించింది. 2009 సాధారణ ఎన్నికల్లో దయాకర్ రావు పాలకుర్తి నుంచి పోటీ చేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014, 2018లో కూడా పాలకుర్తి నుంచి విజయం సాధించారు.

## యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్–యాదగిరిగుట్ట,నవంబరు6)



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామివారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దర్శిం చుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సమేతంగా యాదాద్రికి చేరుకున్న ఇంద్రసే నారెడ్డి.. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారిని వేదపండితులు ఆశీర్వ దించగా, ఆలయ ఈవో గీతా.. తీర్థప్ర సాదాలు అందజేశారు.బీజేపీ సీనియర్ నేత అయి న ఇంద్రసేనా రెడ్డి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ నుంచి 1983, 1985, 1999లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అక్టోబర్ 18న త్రిపుర గవర్నర్‌గా నియమితులయ్యారు. అదే నెల 26న గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.



# సలార్ సినిమా మళ్లీ వాయిదా..

గత కొన్ని రోజుల నుండి ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న 'సలార్' సినిమా మళ్ళీ విడుదల వాయిదా పడనున్నది అనే వార్తలు బాగా వైరల్ అవుతున్నాయి. ఈ సినిమా ఇంతకు ముందు చాలా సార్లు విడుదల వాయిదా వేస్తూ వచ్చారు, కానీ తప్పకుండా డిసెంబర్ 22న విడుదల చేస్తాం అని కొన్ని వారాల క్రితం ప్రకటించారు. అయితే ఈ తేదీకి కూడా సినిమా రావటం లేదని, షా రుఖ్ ఖాన్ 'డంకి' చలనచిత్రం అదే రోజు విడుదల అవుతూ ఉండటంతో, ఆ సినిమా కోసమని 'సలార్' విడుదల వాయిదా వేస్తున్నట్టుగా వార్త వస్తోంది. అయితే విడుదల వాయిదా పడుతోంది అనే వార్త మీద చిత్ర దర్శకుడు, నిర్మాత స్పందించలేదు కానీ, ఈరోజు ఆ చిత్ర టీము ఒక ప్రకటన విడుదల చేసింది. అదేంటి అంటే కేరళ డిస్ట్రిబ్యూషన్ హక్కులు ఆ సినిమాలో నటించిన మలయాళ నటుడు పృథ్విరాజ్ సుకుమారన్ తీసుకున్నారు అని. అదే ప్రకటనలో ఈ సినిమా డిసెంబర్ 22న విడుదలవుతోంది అని చెప్పారు. దీనిని బట్టి 'సలార్' డిసెంబర్ 22న విడుదల అవుతున్నట్టుగా మరోసారి చిత్ర నిర్వాహకులు పునరుద్ఘాటించినట్టుగా ఈ అధికారిక ప్రకటన చెప్పకనే చెపుతోంది. అంటే షా రుఖ్ ఖాన్ తో, ప్రభాస్ డిసెంబర్ 22న పోటీ పాడటానికి నిశ్చయించుకున్నాడు అని అర్థం అవుతోంది. ఈ సినిమాలో శృతి హాసన్ కథానాయికగా నటిస్తోంది. మలయాళం నటుడు పృథ్విరాజ్ ప్రతినాయకుడిగా చేస్తుండగా, జగపతి బాబు , యా రెడ్డి ఇతర ముఖ్య పాత్రల్లో కనపడనున్నారు.



# నకిలీ వీడియోలపై చర్యలు తీసుకోవాలి: అమితాబ్

పుష్ప' సినిమాతో జాతీయంగా పేరు సంపాదించిన రష్మిక మందన్న ఆ తరువాత పలు హిందీ సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'యానిమల్' చలనచిత్రం అనే సినిమాలో రణబీర్ కపూర్ పక్కన చేస్తోంది, ఆ సినిమా డిసెంబర్ మొదటి వారంలో విడుదలకు సిద్ధంగా వుంది. రష్మిక మందన్న ఒక్కసారిగా ప్రాముఖ్యం చెంది 'నేషనల్ క్రష్' అనే పేరుతో కూడా పిలవబడుతూ ఉంటుంది. అయితే ఈమధ్య రష్మిక మందన్న వీడియో ఒకటి వైరల్ అయింది సాంఘీక మాధ్యమంలో. అందులో రష్మిక మందన్న ఒక నలుపు అవుట్ ఫిట్ లో లిఫ్ట్ లో వస్తున్నట్టుగా వున్న వీడియో బాగా వైరల్ అయింది. కానీ తరువాత తేలింది ఏంటంటే, అది నకిలీ వీడియో అని. బ్రిటిష్ కి చెందిన జర పటేల్ అనే ఆమె అదే అవుట్ ఫిట్ లో లిఫ్ట్ లోకి వెళ్లే వీడియో తన ఇన్స్టాగ్రామ్‌లో అక్టోబర్ 9 న పోస్ట్ చేసుకుంది. ఇంకేముంది ఇప్పుడు సాంకేతిక అంతా చేతిలో పనే కదా, వెంటనే కొందరు ఆ వీడియోలో జర పటేల్ మొహం తీసి, రష్మిక మొహం పెట్టేసారు. దానితో అందరూ అది రష్మిక మందన్న వీడియో అనుకున్నారు. తీరా చూస్తే అది నకిలీ అని అర్థం అయింది. మరి ఇలా నకిలీ వీడియోలు, ఫోటోలు సాంఘీక మాధ్యమంలో పెడుతూ ఉంటే దీనిని చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి అని అభిషేక్ అనే జర్నలిస్ట్ ఈ రెండు వీడియోలను షేర్ చేసి పెడితే, దానికి బాలీవుడ్ లెజెండరీ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ తన సంఘీభావం తెలిపారు. ఇలాంటి వాటి మీద న్యాయపరమైన పోరాటం, అలాగే న్యాయపరంగా చర్యలు తీసుకోవాలని ఆ జర్నలిస్ట్ అంటే, అమితాబ్ బచ్చన్ దానికి సంఘీభావం తెలుపుతూ, ఈ రెండు వీడియోలు సమాచారాన్ని కూడా తన సాంఘీక మాధ్యమం ద్వారా రీ పోస్ట్ చేశారు.



# హీటెక్కిస్తున్న సమంత లేటెస్ట్ ఫొటో

సమంత సినిమాలు చేస్తున్నా, చెయ్యకపోయినా ఎప్పుడూ సాంఘీక మాధ్యమంలో చురుకుగా ఉంటూ, తన అభిమానులతో తన కొత్త ఫోటోలను, తన సమాచారాన్ని పంచుకుంటూ ఉంటుంది. మయోసిటిస్ వ్యాధి సోకిన తరువాత సమంత విశ్రాంతి కోసం అమెరికా వెళ్ళింది, అక్కడ కొన్ని రోజులు విశ్రాంతి తీసుకున్న తరువాత మళ్ళీ ఇండియా వచ్చింది. ఆమె తన చివరి సినిమా 'ఖుషీ' ప్రచారాల్లో పాల్గొంది, ఇందులో విజయ్ దేవరకొండ కథానాయకుడు. ఆ తరువాత వెంటనే అమెరికా వెళ్ళింది, అక్కడ విశ్రాంతి తీసుకుంటూ పలు నగరాలను సందర్శించింది. అవన్నీ కూడా తన అభిమానులకు ఆమె తన ఇన్స్టాగ్రామ్‌లో ఫోటోస్ పోస్ట్ చేస్తూ వస్తోంది. అమెరికా నుండి ముంబై వచ్చి అక్కడ కొన్ని ఫోటోషూట్ చేసింది, అవన్నీ కూడా తన ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. ముంబై నుండి మళ్ళీ హైదరాబాదు వచ్చి, ఇక్కడ 'ది మార్వెల్' ఇంగ్లీష్ సినిమా కోసం ప్రచారంలో పాల్గొంది. ఈ ఇంగ్లీష్ సినిమా తెలుగులో కూడా విడుదలవుతోంది. అందుకని ఆ సినిమా ప్రచారానికి హైదరాబాదు వచ్చి ఇక్కడ ప్రచారంలో పాల్గొని తనకి మార్వెల్ సినిమాలు ఎంత ఇష్టమో కూడా చెప్పింది. ఈ సినిమా దీపావళి పండగ స్పెషల్ గా విడుదలవుతోంది. ఆ తరువాత ఒక వ్యాపార ప్రకటన కోసమని ఒక ఫోటోషూట్ చేసింది. ఈ పండగ సీజన్ బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ లా ప్రకాశించాలి అనే వ్యాఖ్య వచ్చేట్టు ఒక రెండు వాక్యాలు కూడా పెట్టి ఈ ఫోటోలను షేర్ చేసింది సమంత. ఇందులో సమంత చాలా అందంగా, అసలు ఆమెకి వ్యాధి వున్నట్టే కనపడదు, ఆలా మెరిసిపోతూ కనపడుతోంది ఆ ఫోటోలో. ఆమె ఈ ఫోటోల్లో చాలా అందంగా వున్నా, ఇప్పుడిప్పుడు అయితే ఆమె మళ్ళీ సినిమాలు చేసేటట్టు మాత్రం కనిపించటం లేదు. ఎందుకంటే ఆమె సినిమా కథలు వినటం లేదు, ఎవరూ ఆమెని సినిమా కోసమని సంప్రదించలేదు అని కూడా తెలిసింది. ఎప్పుడు నుండి మళ్ళీ సినిమాలు చేస్తుంది అనేది ఆమె త్వరలో తన అభిమానులతో పంచుకుంటుంది అని మాత్రం తెలుస్తోంది.